అడల్ట్స్ ఓన్లీ!

# వయసు అల్లరి

**బొమ్మిడి అచ్చారావు**

''వదులు బావా! ఎవరైనా చూస్తారు?'' సున్నితంగా విడిపించుకుంటూ కంగారుగా అన్నది విజయ.

సురేష్ తన పట్టు మరింత బిగించాడు.

''మనం కాబోయే భార్యాభర్తలం కదా! మా అమ్మ, మీ నాన్న మన చిన్నప్పుడే నిర్ణయించేశారు. అంటే మనకు లైసెన్స్ ఇచ్చేసినట్టేకదా!'' అన్నాడు.

''కానీ నీ చదువుగానీ, నా చదువుగానీ పూర్తి కాలేదు. కనీసం మరో అయిదేళ్ళు ఆగాలి.''

''ఓకే! అయిదేళ్ళేమిటి, పదేళ్ళు ఆగుదాం పెళ్ళికి. తక్కిన పనులు చేసుకోవడానికి అడ్డేముంది?'' చిలిపిగా నవ్వుతూ అన్నాడు సురేష్.


''ఛీ...ఆ నోటి నుంచి మంచి మాట ఒక్కటీ రాదుకదా! చూడు బావా, నేనింకా ఇంటర్మీడియెట్‌లోనే వున్నాను. నువ్వు చూడబోతే డిగ్రీ కూడా పూర్తి చేయలేదు. నీకు ఉద్యోగం రావాలి. సెటిలవ్వాలి. ఆ తర్వాతే పెళ్లి. ఇదంతా నాన్న అమ్మతో చెప్పడం విన్నాను'' అన్నది విజయ.

''అంతదాకా ఇలా ముద్దులు పెట్టుకోవచ్చు'' చటుక్కున విజయ లేత పెదవుల మీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు సురేష్.

చిగురుటాకులా ఒణికిపోయింది విజయ. ఆమె పెదవి చిట్లి రక్తం చిమ్మింది. ఎంత గింజుకున్నా అతని ఉడుంపట్టు నుంచి తప్పించుకోలేకపోయింది.

సరిగ్గా అప్పుడే ఆమె తండ్రి సత్యమూర్తి లోనికడుగుపెట్టడం సురేష్ కంటబడింది. ఆమెను చటుక్కున వదిలేసి పక్క గదిలో ఏదో అర్జంటు పని వున్నవాడిలా వెళ్లిపోయాడు.

విజయ చటుక్కున కుర్చీలో కూలబడి ఏదో పుస్తకం చదవడం మొదలుపెట్టింది సీరియస్‌గా.



సత్యమూర్తి ఆ దృశ్యాన్ని చూసి వుంటే మేనల్లుడి చెంపలు వాయించి బయటకు పొమ్మని వుండేవాడు. అతనికిద్దరు పిల్లలు. ఇద్దరూ ఆడపిల్లలే. మొదటి పిల్ల రెండేళ్ల క్రితం రజస్వల అయితే, రెండోది ఈ సంవత్సరమే అయింది. బంధువులందర్నీ పిలిచి ఫంక్షన్ పెట్టుకున్నాడు సత్యమూర్తి. బంధువులందరూ అంతక్రితం రోజే ఎవరి ఊళ్ళు వాళ్ళు వెళ్లిపోయారు.

సురేష్ తల్లి రాజ్యలక్ష్మి సత్యమూర్తి అక్క. అక్కని, మేనల్లుణ్ని మరో వారం రోజులు ఆపేశాడు సత్యమూర్తి.

వారం రోజుల తరువాత ఆ మరునాడు సురేష్ వాళ్ళు ఊరు వెళ్లిపోతారనగా సురేష్, విజయ ఏకాంతంగా వున్న ఆ సమయంలో రాజ్యలక్ష్మి, సత్యమూర్తి భార్య ఉష వంటగదిలో బిజీగా ఉన్నారు. అంతక్రితం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఇంటికొచ్చిన విజయను అకస్మాత్తుగా వాటేసుకున్నాడు సురేష్. సత్యమూర్తి సమయానికి ఇంటికి రాకపోయి వుంటే సురేష్ అడ్వాన్స్ అయిపోయి వుండేవాడు.

సత్యమూర్తి వంటగదిలో అక్క పక్కనే పీట వాల్చుకుని ''అక్కా! ఏమిటే సంగతులు?'' అనడిగాడు.

''అక్కడ మీ బావగారు చెయ్యి కాల్చుకుంటూ వుంటారు. మా పాప అటు పెద్ద పిల్లాకాదు, మరీ చిన్నపిల్లా కాదు. వంట వార్పు ఇంకా నేర్పలేదు. పైగా దానికిప్పుడు పరీక్షలు. నువ్వు చూడబోతే వారం రోజుల్నుంచి కదలకుండా ఆపేశావు'' అన్నది రాజ్యలక్ష్మి.

''రెండు బస్సులు, ట్రెయిను మారి రావాల్సినంత దూరంలో ఉన్నావు. మళ్లీ మనిద్దరం కలవడానికి అకేషన్ ఏదీ లేదింతలో. పైగా మనిద్దరం వియ్యమందుకోబోతున్నాం. బయటివాళ్లలా ఎలా పోనిస్తాను?''

''కానీ సత్యం! ఇప్పట్నుంచే చిన్నపిల్లల మనసుల్లో పెళ్లి, పేరంటం అంటూ బీజాలు నాటకూడదు. అవి చూస్తుండగానే మహావృక్షాలై వాళ్ల బంగారు భవిష్యత్తును దెబ్బతీస్తాయి'' అన్నది రాజ్యలక్ష్మి.

సత్యమూర్తి అక్క మొహంలోకి వింతగా చూసి ''అదేమిటక్కా! మనం చిన్నప్పట్నుంచీ అనుకుంటున్నదేగా ఈ సంబంధం? ఇప్పుడు హఠాత్తుగా అనుకునేది, వాళ్ళ మనసులు పాడు చేసేది ఏముంది?'' అన్నాడు.

''అది కాదు సత్యం. పిల్లలు వయసులో వున్నారు. ఇప్పట్నుంచి వాళ్ళు పెళ్ళి గురించి క్రేజ్ పెంచుకుంటారు. చదువుల పట్ల శ్రద్ధ చూపించరు. మీ అమ్మాయికి పెళ్ళి చేయడమొక్కటే నీ ఆశయం. కానీ మా సురేష్ చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగాల పోటీలో నెగ్గి ఏదోక ఉద్యోగంలో స్థిరపడేలా చూడడం నా ఆశయం. వాడు స్థిరపడేవరకూ పెళ్లి ప్రసక్తిలేదుకదా. ఆ మాత్రానికే ఇప్పట్నుంచీ ఈ పెళ్లిమాటలెందుకని...'' అర్ధోక్తిలోనే ఆపేసింది రాజ్యలక్ష్మి.

''నిజమేననుకో. ఆడపిల్లల తండ్రిని కదా. నా భయం, బెంగ నావి. మొదటిదానికి పెళ్ళి సంబంధం కుదిరిపోయిందనే ధైర్యం రావాలికదా నాకు. రెండోదానికి ఇప్ప

ట్నుంచీ ప్రయత్నం చేస్తేనేగానీ అప్పటికి కుదరదు మరి!'' ఆడపిల్లల తండ్రి సత్యం ఆక్రోశించాడు.

''మరి మా సురేష్‌లా అందరూ తేలిగ్గా దొరికిపోతారను కున్నావా? చిన్నదానికి సంబంధం చూడడానికి ఎన్ని జతల చెప్పులు అరిగిపోతాయో చూడకపోతావా?'' నవ్వుతూ అన్నది రాజ్యలక్ష్మి.

''ఎంత దగ్గర సంబంధమైనా మా స్థాయికి తగ్గట్టు పెద్ద దానిక్కూడా కట్నం ఇస్తానులే అక్కా! దాని పేర ఫిక్సెడ్ డిపాజిట్ చేశాను పెళ్లి సమయానికి రెండులక్షలు చేతికి వచ్చేలాగా. బయట సంబంధానికైనా అంతే ఇస్తాను. రెండో పిల్ల వినీతక్కూడా పెళ్లినాటికి మెచ్యూర్ అయ్యే డిపాజిట్ ఎన్నుకున్నాను. నీకు కొడుకు, కూతురే కదా! ఖర్చు సగమే!''

''ఏం, మాకు మాత్రం సురేష్ చదువుకి ఖర్చుకాదా? నువ్వు ఆడపిల్లకు కట్నమిచ్చి పెళ్లి చేసెయ్యడంతో నీ బరువు దించేసుకుంటున్నావు. కానీ మగపిల్లాడు ఉద్యోగం దొరికేవరకూ లక్షలకు లక్షలు ఖర్చు పెట్టక తప్పుదుకదా! పైగా ఆడపిల్లకి కట్నమివ్వాలి. ఎవరికుండే ఇబ్బందులు వాళ్లకుంటాయిరా సత్యం!'' అన్నది రాజ్యలక్ష్మి.

''అసలు నా మాటకు సరైన సమాధానం రాలేదక్కా నీ దగ్గర్నుంచి. మా పెద్దమ్మాయిని నీ కోడలుగా చేసుకోవడం నీకిష్టమేనా కాదా? జవాబు చెప్పు.''

''ఇంతసేపూ నేను చెప్పింది గాలికొదిలేశావన్నమాట. సరే, నువ్వు మరీ సూటిగా అడుగుతున్నావు కాబట్టి నేను కూడా సూటిగానే చెబుతున్నాను. నాకు మీ పెద్దమ్మాయిని కోడలుగా చేసుకోవడం ఇష్టమే! అయితే అయిదేళ్లవరకు ఆ ప్రసక్తి మళ్లీ తీసుకురాకు'' అన్నది రాజ్యలక్ష్మి.

''అలాగే! నాకూ నా పిల్లల చదువు పూర్తి కావడం ముఖ్యమేకదా!'' అన్నాడు సత్యమూర్తి.

ఆ మర్నాడే కొడుకును తీసుకుని తమ ఊరు వెళ్లిపోయింది రాజ్యలక్ష్మి.

★★★

సరిగ్గా నెలరోజులు తిరిగేసరికి మళ్లీ తమ ఇంట్లో హాజరైపోయిన మేనల్లుడ్ని చూసి ఆశ్చర్యపోయాడు సత్యమూర్తి.

''అదేమిటోయ్ అకస్మాత్తుగా ఊడిపడ్డావేంటి? ఏమిటి విశేషం'' అనడిగాడు బయటకు వెళ్తున్నవాడల్లా ఆగిపోయి.

''మరేం లేదు మామయ్యా. బొటానికల్ టూర్‌కి మా కాలేజీ వాళ్లందరూ వరంగల్ వచ్చాం. టూర్ పూర్తయ్యాక మా కొలీగ్స్ వెళ్లిపోయారు. ఎలాగూ దగ్గరగా వచ్చాను కదా అని ఓసారి మీ అందర్నీ చూసి పోదామని వచ్చాను'' అన్నాడు సురేష్.

''సరే సరే! మీ అమ్మతో చెప్పావా ఇలా వస్తున్నానని?'' అడిగాడు సత్యమూర్తి.

''లేదు మామయ్యా! ఇక్కడకొచ్చేవరకూ వద్దామని అనుకోలేదు. అందుకే ముందుగా అమ్మతో ఏమీ చెప్పలేదు'' అన్నాడు సురేష్.

''సరే! ఆఫీసుకు వెళ్ళొస్తాను'' అని చెప్పి సత్యమూర్తి వెళ్లిపోయాడు.

ఉష మాత్రం ''రా బాబూ! మీ మామయ్య పూర్తిగా కోర్టులో ముద్దాయిని ప్రశ్నించినట్టు వీధిలోనే నిలబెట్టి ప్రశ్నలు కురిపిస్తారు. పోయి స్నానం చేసి రా. ఎప్పుడు తిన్నావో ఏమో. వేడివేడిగా వడ్డిస్తాను'' అన్నది.

'అత్తే నయం మామయ్యకన్నా' అనుకున్నాడు మనసులో సురేష్ అత్తను మెచ్చుకుంటూ. అతని కళ్ళు వేగంగా వెతుకుతున్నాయి మరదలు కోసం. విజయ కనిపించలేదు.

''అత్తా! విజయ కాలేజీకి వెళ్లిందా?'' అనడిగాడు.

''లేదు బాబూ! ఈ రోజు వాళ్ల కాలేజీకి సెలవు. ఏవో బుక్స్ అవీ కొనుక్కోవడానికి వెళ్ళారు అక్కాచెల్లెళ్ళు ఇద్దరూ. నువ్వు స్నానం చేసి రా'' అన్నది ఉష.

స్నానం చేసి వచ్చేసరికి రానే వచ్చారు అక్కాచెల్లెళ్లు.

విజయ ముఖం బావని చూడగానే వెలిగిపోయింది.

''ఏంటి బావా! ఇంతలోనే మళ్లీ పరుగెత్తుకొచ్చేశావ్? మా అక్క గుర్తొచ్చేసిందేమిటి?'' వినీత హాస్యం పట్టించింది.

''మీ అక్క కాదు-నువ్వే గుర్తొచ్చావు. మీ అక్కకన్నా నువ్వే అందంగా కనిపిస్తున్నావుగా అందుకని'' సురేష్ వినీత బుగ్గమీద చిటిక వేస్తూ అన్నాడు.

విజయకి కోపమొచ్చేసింది.

ఇంతలో ఉష చిన్నకూతుర్ని పిలవడంతో వినీత వంటగదిలోకి వెళ్లింది.

## A జోక్స్

### ఆశ్చర్యం

''మీ నటజీవితంలో మీకు బాగా ఆశ్చర్యాన్ని కలిగించిన విషయం?'' హీరోయిన్ నగ్నశ్రీని ఇంటర్వ్యూ చేస్తూ అడిగాడు విలేకరి.

''నేను బాలతారగా నటించిన ఒకే ఒక్క చిత్రంలో వంటినిండా బట్టతో నటించాను. అది తల్చుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యంగానే వుంటుంది''

★★★

### దొరికిపోయాను

''ఫలానా వీధిలోని ఫలానా నెంబరు ఇంట్లో మరికాసేపట్లో ఓ మర్డర్ జరగబోతోంది. మీరు అర్జంటుగా రావాలి'' కంగారుగా చెప్పాడు ఫోన్‌లో అవతలి వ్యక్తి.


''విషయమేమిటో కాస్త అర్థమయ్యేలా చెప్పవయ్యా'' విసుగ్గా అన్నాడు ఎస్.ఐ. దానికి అవతల నుండి ఇలా సమాధానం వచ్చింది.

''జస్ట్ ఇప్పుడే నేను మా పనిమనిషిని ముద్దుపెట్టుకుంటూ మా ఆవిడకు దొరికిపోయాను''

– పరిమళాకిశోరి (మేడిబావి)

# తపాలా వ్యవస్థ ఎప్పుడు, ఎలా మొదలైంది?

ప్రాచీన కాలంలో రాజులు తమ సందేశాన్ని ఇతరులకు పంపటానికి స్వంత మనుషులనే ఉపయోగించేవారు. తర్వాత కొంతకాలం తపాలా వ్యవస్థ ప్రయివేటు వ్యక్తుల ద్వారా జరిగింది. పదహారవ శతాబ్దిలో ఈ తపాలా వ్యవస్థను ప్రభుత్వం తన హస్తగతం చేసుకుంది.




ఈ తపాలా వ్యవస్థను ప్రభుత్వం తన హస్తగతం చేసుకోవడంలో మూడు ముఖ్య కారణాలున్నాయి. మొదటి కారణమేమిటంటే అనుమానంగా వున్న ఉత్తరాలపై ఒక కన్నువేయటానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. రెండవది ఆర్థికంగా లబ్ధిపొందటం, మూడవది ప్రజలకు సౌలభ్యాన్ని, సౌకర్యాన్ని సమకూర్చటం.

ఇప్పుడు ప్రజాసేవయే తంతి తపాలావారి కర్తవ్యంగా భావిస్తున్నారు. 1609వ సంవత్సరం వరకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేకంగా నియమితులైన విశేష వార్తాహరులు ఈ ఉత్తరాలను బట్వాడా చేస్తుండేవారు.

క్రీ.శ 1680లో లండనులో ఒక వ్యాపారి నగరంలోనూ, చుట్టుపక్కల గ్రామాలలోనూ తపాలా పద్ధతిని ప్రవేశపెట్టాడు. 1840లో ఇంగ్లండులో తపాలా వ్యవస్థ యొక్క నామరూపాలే మారిపోయాయి.

ఈ సంవత్సరంలోనే మొట్టమొదటిసారిగా తపాలా స్టాంపులు విడుదలయ్యాయి. దేశమంతటా తపాలా రేట్లను సరిసమానం చేయడం జరిగింది. ఇంగ్లండులోని ఈ పద్ధతిని క్రమేణా ఇరుగు పొరుగు దేశాలు కూడా అమలుపరుస్తూ వచ్చాయి. తర్వాత మెల్లమెల్లగా విశ్వమంతటా అత్యుత్తమమయిన ఈ తపాలా వ్యవస్థను కొనసాగించటం జరిగింది.

ఈరోజున ప్రపంచంలోకెల్లా పెద్ద ఎత్తున తపాలా వ్యవస్థను అమెరికా నిర్వహిస్తోంది. అమెరికా తపాలా విభాగంలో సుమారు ఏడున్నర లక్షలమంది పనిచేస్తున్నారు. అక్కడ ప్రతి యేటా పదకొండువేల కోట్ల ఉత్తరాలు పోస్టు చేయబడుతున్నాయి.

మన భారతదేశంలో తపాలా పద్ధతి 1851లో ప్రారంభమయ్యింది. విమానం ద్వారా తపాలా వ్యవస్థ ఫిబ్రవరి 10, 1911న మొదలయ్యింది. భారత తపాలా పద్ధతి సౌకర్యాల దృష్ట్యా అమెరికా కంటే ఉత్తమమైనదని కీర్తి పొందింది.

ప్రతియేడూ అక్టోబరు 9న ప్రపంచ తపాలా దినోత్సవం జరుగుతుంది. అక్టోబరు 10న జాతీయ తపాలా దినోత్సవం జరుగుతుంది.

**-యస్.యమ్.డి.షరీఫ్**

''ఇంతలోనే ఉడుక్కోవాలా? నేనొచ్చింది నీ కోసమే విజ్జీ'' బాగా దగ్గరగా వచ్చి అన్నాడు సురేష్.

విజయ తన అందమైన కళ్లని భారంగా పైకెత్తి బావ ముఖంలోకి చూస్తూ ''నిజంగా నా కోసమేకదా!'' అన్నది.

''ఈ ముద్దు సాక్షిగా'' మెరుపువేగంతో ఆమె పెదాలమీద ముద్దు పెట్టుకున్నాడు.

విజయ కంగారుగా దూరంగా జరిగి ''వినీత చూస్తుంది, ఏంటి బావా ఇది?'' అన్నది.

''చూడకపోతే ఫరవాలేదనేకదా! నిన్ను చూడకుండా ఉండలేకపోయాను, వచ్చేశాను. కన్నుమూసినా తెరిచినా నువ్వే కనిపిస్తున్నావు.''

విజయ బుగ్గల్లో గులాబీలు పూశాయి.

''నాకు తెలీదా బావా! నువ్విలా చీటికీ మాటికీ వచ్చేస్తుంటే నీ చదువు పాడవుతుంది. నా చదువూ పాడవుతుందనుకో.''

చటుక్కున ఆమెను బలంగా వాటేసుకుని గుండెలకు హత్తుకున్నాడు సురేష్. విజయ వదిలించుకుని–

''వద్దు బావా ఇలాంటి దుడుకు పనులు. నీకేం నువ్వు బాగానే వుంటావు. నువ్వు వెళ్లిపోయాక నా మనసు నా మాట వినడంలేదు. చదువుమీద ఏకాగ్రత కుదరడంలేదు. ఇలా అయితే మనిద్దరి చదువు చెట్టెక్కేస్తుంది'' అన్నది.

''పోన్లే, అప్పుడు ఏకంగా పెళ్లి చేసేస్తారు.''

''ఛీ...నీకెంతసేపూ అదే ధ్యాస!''

''అవును ముద్దు ధ్యాస'' మళ్లీ ఆమెనందుకోబోయాడు. కానీ వినీత లోపలికి వచ్చేసింది స్పీడ్‌బ్రేకర్‌లా.

భోజనాలయ్యాక చాలాసేపు విజయతో ఏకాంతం కోసం ప్రయత్నించాడు. సాయంత్రంవరకు ఆ అవకాశం చిక్కలేదు. ఆ కాసేపటిలోనే విజయను దొరకబుచ్చుకుని ''రాత్రి అందరూ నిద్రపోయాక నీ గదిలోకి వస్తాను. ఎదురు చూస్తూ వుండు, నిద్రపోకే'' అని చెప్పేశాడు.

రాత్రి పదిగంటల వరకూ మేనల్లుడు, మేనకోడలు చదువుల గురించి ముచ్చటిస్తూనే వున్నాడు సత్యమూర్తి. మామయ్య ప్రశ్నలకు మనసుకు తాకకపోయినా ఏదో అన్యమనస్కంగానే సమాధానాలు చెప్పేశాడు సురేష్.


''నీకు నిద్ర వస్తున్నట్టుంది పడుకో'' అని లేచి పోయాడు సత్యమూర్తి.

అయిదుగురికీ హాల్లోనే పక్కలు వేస్తానంటే తనకు, చెల్లెలకు గదిలో వేయమన్నది విజయ తల్లితో.

సురేష్ నవ్వుకున్నాడు.

రాత్రి పన్నెండు కొట్టింది. అందరూ నిద్రలో మునిగిపోయారు. తనతోపాటు అత్త, మామయ్య కూడా హాల్లోనే పక్కలు వేసుకున్నారు. విజయ, వినీత పడుకుని వున్న గదిలోకి వెళ్లాలంటే అవతలిపక్క నిద్రపోతున్న అత్తను దాటుకుని వెళ్లాలి.

సురేష్ అత్త మంచంవైపు చూశాడు. ఆమె కదలడం లేదు. అంటే బాగా నిద్రపోతూ వుంటూ వుండాలి. మామయ్య అప్పటికే గుర్రుపెడుతున్నాడు.




సురేష్ లేచి పక్కమీద కూర్చున్నాడు. అతని ఒళ్లంతా భయంతోనూ, ఉద్వేగంతోనూ తడిసిపోయింది. సన్నగా వణుకు, విపరీతమైన దాహం. గటగట రెండు గ్లాసుల నీళ్లు తాగాడు. మెల్లగా లేచాడు.

మామయ్య గుర్రుపెడుతూనే ఉన్నాడు. అత్త కూడా గాఢంగా నిద్రపోతున్న సూచనలు కనిపించాయి.

చప్పుడు కాకుండా విజయ పడుకున్న గదిలోకి చొరబడ్డాడు. అక్కాచెల్లెళ్లిద్దరూ ఒకే మంచంమీద నిద్రపోతున్నారు.

''ష్..ష్'' అని శబ్దం చేశాడు సురేష్.

విజయ కూడా వెంటనే లేచి కూర్చుంది. సురేష్ పిల్లిలా అడుగులేస్తూవచ్చి ''కిచెన్‌లోకి వెళ్లి మాట్లాడుకుందాం'' అన్నాడు గుసగుసగా.

విజయ గుండె వేగంగా కొట్టుకుంటోంది. మనసు ఆమెను ముందుకు అడుగు వేయవద్దని హెచ్చరిస్తుంటే అతని మీద ప్రేమ ఆమెను ముందుకు నెడుతోంది.

''వద్దు బావా! ఇక్కడే మాట్లాడుకుందాం'' అన్నది ఏదో నిర్ణయానికి వచ్చినట్టు.

''ఇక్కడా! వినీత లేస్తుంది'' అన్నాడు సురేష్.

''ఫర్వాలేదు. ఏంటో చెప్పు'' మంచం మీద నుంచి లేచి నిల్చుని బావ పక్కకు వచ్చి అడిగింది.

చటుక్కున ఆమెను కౌగిలిలోకి తీసుకుని ముద్దులతో ఆమె శరీరమంతా ముద్రలు వేశాడు.

విజయ ఉక్కిరిబిక్కిరైపోతోంది. ఆమెలోనూ కోరిక బుసకొట్టడం మొదలయింది. కానీ వివేకం 'ఇది తప్పు' అని ఆమెను పదే పదే హెచ్చరిస్తోంది.

సురేష్ ఆమె పరిస్థితి గమనించే స్థితిలోలేడు. ఆమెను తన బాహుబంధంలో నలిపేస్తూ విపరీతంగా చలించిపోతున్నాడు. ఆమె గుండెల్లో తల పెట్టుకుని రెండు చేతులతోనూ ఆమె శరీరం అణువణువును ఆర్తిగా, తపనగా నిలువెల్లా కాల్చేస్తున్న కోరికతో స్పృశిస్తున్నాడు.

అంతవరకూ అతన్ని ఎలాగో నిరోధించ ప్రయత్నించిన విజయ కూడా అతను రగిలించిన వేడిలో తనకు తెలియకుండానే అస్తిత్వాన్ని కోల్పోతోంది.

''బావా...బావా! నన్నేం చేయకు బావా. నన్నొదిలెయ్యి బావా!'' అంటున్నదేగానీ ఈసారి అతని చర్యల్ని గట్టిగా నిరోధించలేకపోతోంది.

సురేష్ అప్పటికే కోరికతో పిచ్చివాడైపోయాడు. ఏమాత్రం ఆలోచించే స్థితిలోలేడు.

మరికొద్ది క్షణాల్లో వాళ్లిద్దరూ తమ శరీరాలు రెండూ ఒకటే అని నిరూపించుకునేంతలో గుమ్మం దగ్గర అలికిడి అయింది.

అంతే! చటుక్కున సురేష్‌ని పక్కకు తోసేసి లేచి వెళ్లి చెల్లెలు పక్కన పడుకుంది విజయ.

గుమ్మంవైపు చూసిన సురేష్ నిలువునా నీరయ్యాడు. తొందరలో తలుపులు కూడా మూయకుండా వదిలేసినందుకు తనను తాను నిందించుకున్నాడు. మత్తు వదిలిపోయింది.

పిల్లిలా గుమ్మం దగ్గర నిల్చున్న మామయ్యను దాటుకుని తన మంచంవైపు అడుగులువేసి చటుక్కున మంచం మీద పడిపోయి ముసుగు తన్నేశాడు సురేష్.

మర్నాడు పొద్దున్నే హడావుడిగా స్నానాదికాలు ముగించి బట్టలు సర్దుకుంటున్న సురేష్‌ని చూసి ''అదేమిటి బాబూ! ఇంకా రెండు రోజులుంటావనుకున్నాను. అప్పుడే వెళ్లిపోతున్నావా?'' అన్నది ఉష.

''వెళ్లాలి అత్తా!'' తలెత్తకుండానే సమాధానం చెప్పి బయలుదేరాడు.

అప్పటికే బట్టలు వేసుకున్న సత్యమూర్తి తనూ బస్టాండ్‌కి బయలుదేరాడు.

మామయ్యతో మాట్లాడడానికి భయపడిపోతూ ''నన్ను క్షమించు మామయ్యా! మరెప్పుడూ ఇలాంటి పొరపాటు చేయను. అమ్మకు చెప్పకు. చంపేస్తుంది'' అన్నాడు సురేష్.

సత్యమూర్తి మేనల్లుడి వంక జాలిగా చూసి ''తప్పు నీదికాదు బాబూ నీ వయసుది. కొద్ది క్షణాలు ఆలస్యమయితే నా కూతురు భవిష్యత్తు నాశనమయ్యేదికదా! బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించుకునేవరకూ మా ఇంటికి రాకు. విజయ భవిష్యత్తు నాకు చాలా ముఖ్యం. నీమీద నాకు కోపంలేదు'' అన్నాడు.

''విజయ అంటే నాకు చాలా ఇష్టం మామయ్యా! అందుకే కంట్రోల్ చేసుకోలేకపోయాను'' పశ్చాత్తాపం ధ్వనించింది సురేష్ గొంతులో.

''ఆ విషయంలో నేను, నా కూతురూ చాలా అదృష్టవంతులం. చదువుకునే వయసులో ఇలాంటి ఘోరమైన పొరపాట్లు చేయకూడదు. ఉద్యోగస్తుడివై దర్జాగా నా ఇంట్లో అడుగుపెట్టు. విష్ యూ బెస్టాఫ్ లక్!'' చెప్పాడు సత్యమూర్తి.

బస్ వచ్చి ఆగింది.

బస్ ఎక్కుతూ ''విజయని కూడా క్షమించమన్నానని చెప్పు మామయ్యా'' అన్నాడు సురేష్.

నవ్వుతూ చెయ్యి వూపాడు సత్యమూర్తి.